

అసెంబ్లీ మైనార్టీసెల్ అధ్యక్షుడిగా ఫకృద్దీన్ ఖురేషి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ మైనార్టీ సెల్ మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన నాయకుడు మహ్మద్ ఫకృద్దీన్ ఖురేషి నియమితులయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు మహ్మద్ ఫయాజ్ నియమాకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫయాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత, మైనార్టీ విభాగం బలోపేతం కృషి చేయాలని కోరారు. అసెంబ్లీ అధ్యక్షుడు ఫకృద్దిన్ ఖురేషి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మైనార్టీలను ఐక్యం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అంతయ్య, అషఉ, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



మహబూబ్‌నగర్

1

సోమవారం 31 జులై 2023

జడ్చర్ల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షునిగా శ్యాంసుందర్ చౌహాన్ ఎన్నిక



జడ్చర్ల : జడ్చర్ల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షునిగా శ్యాంసుందర్ చవాన్‌ను ఎన్నుకున్నారు. ఎన్నిక నియోజకవర్గ కార్మిక విభాగ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ట్రాలీ ఆటోల యూనియన్ సభ్యులు ఐక్యమత్యంగా ఉంటూ అంకిత భావంతో ఉండాలన్నారు. వరుసగా మూడోసారి ట్రాలీ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా శ్యాంసుందర్ చౌహాన్ ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యక్షులుగా పెంటయ్య, నరహరి, కృష్ణ కుమార్ , ప్రధాన కార్యదర్శులుగా రానుద్దీన్, కే వెంకటేశ్,లను ఎన్నుకున్నారు.

దారులు బురదమయం

- మండల జిల్లా కేంద్రాలకు రోడ్లు కరువు
- ఆర్అండ్‌బీ పంచాయతీ రహదారులకు నిధులు కోత
- దారి లేక అవస్థలు పడుతున్న గ్రామీణ ప్రజలు
- హామీలు అమలు కానీ వైనం



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ మహబూబ్‌నగర్ జిల్లా రోడ్ల పరిస్థితి ఘోరంగా ఉంది. అదిగో వచ్చే అంటూ కాలయాపన చేస్తూ రోడ్డుకు నిధులు శాంక్షన్ కాకపోవడం ఇంకా బాధాకరం.చిన్న వర్షానికి రోడ్డు మొత్తం చిత్తడిగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది అవుతుంది. ఉదయాన్నే రైతులు మండలానికి వెళ్లే ప్రజలు ఇదే దారి గుండా వెళ్లాల్సి వస్తుంది.రోడ్డు బాగాలేకపోవడంతో గుంతల మయంగా అయిన రోడ్డు ఉండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. రోడ్లు ఎలా ఉన్నా మండలాలకు వెళ్లడం మాత్రం తప్పడం లేదు. తెలకపల్లి మండలం నడిగడ్డ తాడూరు మండలం గుట్టలపల్లి నుండి నడిగడ్డ వరకు రోడ్డు వేయలేదు. ప్రతిరోజు తెలకపల్లి నుండి హైదరాబాదు వెళ్లడానికి ఆర్టీసీ బస్సు గుట్లపల్లి మేడ్చూర్ మీదగా హైదరాబాద్ వెళ్తుంది. మూడు కిలోమీటర్ల మేర రహదారి లేకపోవడం వల్ల



అర్ధగంట సమయం పడుతుంది. కారణంగా నుంచి నందిపేట మీదగా జన్మిస్తాపూర్ వెళ్లడానికి రహదారి లేదు. కనీసం మట్టిరోడ్డైన లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. శ్రీశైలం రోడ్డు నుండి సర్వారెడ్డిపల్లి తండా వరకు రోడ్డు వేయలేదు. ఉప్పునుంతల మండలం జాజాల నుండి మొకరాల మీదగా వంగూరు వెళ్లడానికి గతంలో కంకరపరిచి రోడ్డు వేయడం మరిచారు. వంగూరు గేటు నుండి జూపల్లి వరకు గుంతల మయంగా రోడ్డు ఉంది. అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు. శ్రీశైలం రహదారి టోల్గేట్ నుండి సోమలతండ వరకు మట్టిలోడు మాత్రమే ఉంది. గతంలో అనేకసార్లు రోడ్డు వేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు. కమల్ పూర్ నుండి నూకల చింతవాడిక తండా కు రోడ్డు లేదు. కిష్టం పల్లి గేటు నుండి జరుపల తండ (సర్వారెడ్డిపల్లి తండా)వరకు సీసీ రోడ్డు గానీ బీటి రోడ్డు గాని లేదు. ఇలాంటి పరిస్థితులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది.

పల్లెల బతుకులు దయనీయం

వర్షాలు కురిస్తే చాలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పల్లెల పరిస్థితి దయనీయంగా ఉంటుంది. గ్రామాల నుండి మండల కేంద్రానికి బీటీ రోడ్డు వేయిస్తామని స్థానిక నాయకులు గతంలో చెప్పారు. జిల్లా కేంద్రం నుండి మండల కేంద్రానికి సైతం రోడ్డు వేస్తామని హామీ ఇచ్చింది. ఏండ్లు గడుస్తున్న ఇచ్చిన ఆమె ఏ మాత్రం అమలు కావడం లేదు. వర్షాలు కురిస్తే చాలు రోడ్లన్నీ బురద గుంతలలో ప్రయాణం చేయాల్సింది. స్థానిక ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ఆర్టీసీ బస్సులను సైతం రద్దు చేస్తున్నారు. రోడ్డు లేకుండా బస్సులు వేస్తే మరమ్మతులవుతున్నాయని డిపో అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి బీటీ, సీసీ రోడ్లను వేయాలని పలు గ్రామాల ప్రజలు కోరారు.

రాచూర్ నుండి వెల్దండ మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి ఇది పోయినసారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన టీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ గ్రామంలో పర్యటించిన సందర్భంగా ఈసారి ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే రాచూరు నుంచి వెల్దండ వరకు బీటి రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ నేటికీ నాలుగున్నర సంవత్సరాలు పూర్తవుతున్న పట్టించుకోకపోవడం ఆయన పారదర్శకతకు నిదర్శనం.



రోడ్లను వేయడానికి నిధులు మంజూరు చేయాలి



జిల్లాలో మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదు. అనేక గ్రామాలకు రహదారులు లేక ఆర్టీసీ బస్సులు నడపడం కష్టంగా మారింది. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రహదారుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టాలి. వర్షాకాలంలో రహదారులు లేక ఆర్టీసీ బస్సులు లేక గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ఆయా ప్రజాప్రతినిధులు స్పందించి రహదారులను పూర్తిచేయాలని కోరుతున్నాం

వర్ధం పర్వతాలు,సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

జీపీ కార్మికుల సమస్యల పరిష్కరించకపోతే చలో అసెంబ్లీ : జేఏసీ



మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే చలో అసెంబ్లీ నిర్వహిస్తామని కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి క్రురుమూర్తి అన్నారు.ఆదివారం భూత్పూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సమ్మె శిబిరాన్ని సందర్శించి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి ప్రసంగిస్తూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించనీచో చలో అసెంబ్లీ కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేటికీ 31వ తేదీకి 26 రోజుకు సమ్మె చేరుకుందని, సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని మంత్రులు ఎమ్మెల్యేలకు స్థానిక ప్రజాప్రతినిలకు అధికారులకు విన్నవించుకున్న సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలుపరచాలన్నారు. 11వ పిఆర్సి ప్రకారంగా జీవో 60 ప్రకారం శానిటేషన్ సిబ్బందికి 15,600 కారోబార్లకు బిల్ కలెక్టర్లకు 19500 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి ప్రసంగిస్తూ కార్మికుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. 26 రోజులకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వం దిగి రాకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఐద్వా జిల్లా నాయకురాలు వి పద్మ మాట్లాడుతూ గ్రామాల్లో చాలీచాలని వేతనలతో బతుకుతున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకపోవడం దుర్మార్గం అన్నారు .వీరంతా దళితులు కాబట్టే ప్రభుత్వానికి జీతాలు పెంచడానికి చేతులు రావడంలేదని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఇందులో మండల అధ్యక్ష కార్యదర్శులు మైబ్, నారాయణ ,నర్సింలు, రాఘవేందర్ ,వెంకటేశు, మైసమ్మ ,వెంకటయ్య కొండయ్య ,శ్రీనివాసులు ,సేవయ నాయక్, తదితరులు అనంతరం వంటావార్పు కార్యక్రమం నిర్వహించి టెంట్లోనే భోజనాలు చేశారు

మైనార్టీలను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

- మైనార్టీలకు ఏపార్టీ ఏమి చేసిందో బహిరంగ చర్చ కు సిద్ధమా ?
- రాష్ట్ర కాంగ్రెస్ స్పోక్ పర్సన్ జహిర్ అక్తర్ ఫైర్



మహబూబ్ నగర్ : మైనార్టీలను మోసం చేయడం కోసమే మైనార్టీలకు లక్ష రూపాయాల పథకం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్పోక్ పరస్పన్ జహీర్ అక్తర్ ఆరోపించారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ శనివారం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ మాట్లాడిన విషయం లో వాస్తవాలు లేవని అన్నారు.10వేల మంది మైనార్టీ లకు లబ్దిదారులు కు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం బిఆర్ ఎస్ ప్రభుత్వం జీ ఓను తెచ్చినట్లు మాట్లాడటం విడూరంగ ఉందని ఏద్దేవా చేశారు. రాష్టంలో ఇప్పటికిలక్షలాది మంది మైనార్టీ లు అప్లికేషన్ చేసుకున్నారని కనీసం 2000మంది కైనా లోన్లు ఇచ్చారా అని నిలదీశారు. మహబూబ్ నగర్ జిల్లా లో 66ముంది మైనార్టీ లకు మాత్రమే ఇచ్చి అదికూడా బిఆర్ఎస్ పార్టీ ల నాయకులకే ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. వచ్చి అబద్దాలు ఆడటం మానుకోవాలని సూచించారు.మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ కు కాంగ్రెస్ అనేక రకాల హెూదాలో అవకాశాలు కల్పించిందని , కాంగ్రెస్ పెట్టిన బిక్ష నేనని ఆయన అన్నారు. ఇంతియాజ్ చర్మం ఓలిచి కాంగ్రెస్ పార్టీ కి చెప్పులు కుట్టించిన కుడా ఋణం తీర్చు కోలేరని ఫైర్ అయ్యారు. రాష్టంలో గత సంవత్సరాలనుండి మైనార్టీలు 2లక్షల 50వేల మంది దరఖాస్తు లు చేసుకున్నట్లు వెల్లడించారు. వారందరికీ సహాయం ఇవ్వాలి కానీ వారిని మోసం చేయడం ఏమాత్రం కేసీఆర్ ప్రభుత్వం పట్టించు కున్న పరిస్థితి లేదన్నారు. కార్పొరేషన్ కు ఎంత బడ్జెట్ వచ్చింది వెల్లడించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం లో మైనారిటీ కళాశాల పరిస్థితి మూతపడ్డాయని ఆరోపించారు. ఇప్పటికి రాష్టంలో 60మైనార్టీ ఇంజనీరింగ్ కళాశాలలు,20 ఫార్మాసి కళాశాలలు మూతపడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉర్దూ పాఠశాల పరిస్థితి మరి గోరంగా ఉన్నాయని ఆరోపించారు. సీఎం కేసీఆర్ సెక్యులర్ పక్షపాతి గా చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు. కేంద్రం లోని బీజేపీ కి బి టీం గా కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఈసమావేశంలో రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ ఫీర్ మహమ్మద్, మొయిజ్ టౌన్ వైస్ ప్రసిడెంట్, హజమత్ హాలీ మాజీ టౌన్ మైనారిటి చైర్మన్, షా ఫైజల్ జిల్లా వైస్ చైర్మన్, మహమ్మద్ మొయిజ్ జనరల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

కింగ్ షోటోకాన్ కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ



మహబూబ్ నగర్ : హైదరాబాద్ లోని ఫలక్ నుమాలో అదివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన గాంధీ రోడ్ స్కూల్ ఆవరణలో కరాటే శిక్షణ పొందుతున్న కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ప్రతిభా చాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ కరాటే పోటీలలో సాయి ప్రణీత్ మొదటి బహుమతి, మహమ్మద్ సాబీర్ పాషా 12 ఏళ్ల కటాస్ విభాగంలో మొదటి బహుమతి, మహమ్మద్ పరాన్ అలీ అండర్-15 కటాస్ విభాగంలో మొదటి బహుమతి, మహమ్మద్ ఓవేజ్ అండర్-16 విభాగంలో మొదటి బహుమతి, మహమ్మద్ సోఫియా అలి అండర్-15 కటాస్ విభాగంలో ప్రథమ బహుమతి, మహమ్మద్ ముదసిర్ అండర్-15 కటాస్ విభాగంలో మొదటి బహుమతి, ఓవేజ్ అండర్-10 కటాస్ విభాగంలో మొదటి బహుమతి, మహమ్మద్ అమాన్ అలీ రెండో బహుమతి, సాయి శ్రీధర్ అండర్-8 కటాస్ విభాగంలో రెండో బహుమతి, మెహవిష్ ఖాన్ బాలికల కటాస్ విభాగంలో రెండో బహుమతి సాధించి పతకాలు పొందినట్లు తెలిపారు. విద్యార్థులను జహంగీర్ పాషా ఖాద్రీ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి : ఏఐఎస్ఎఫ్



మహబూబ్ నగర్ : ప్రభుత్వ పాఠశాల, విద్యార్థి సంఘాల, మీడియా ప్రతినిధులను అనుమతి లేకుండా రావద్దన్న ప్రభుత్వ వైఖరి మార్చు కోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకారదర్శి రాజు అన్నారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అంతా బాగున్నాయా ప్రభుత్వానికి ఎందుకు అంతవణుకు ప్రభుత్వ పాఠశాలలోనికి మీడియా విద్యార్థి సంఘాలను రానివద్దు అనే హక్కు ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియా, విద్యార్థి సంఘాలను అనుమతించవద్దని విద్యాశాఖ ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. విద్యార్థి సంఘంతో సహా మీడియాను అనుమతించడం లేదంటే రాష్ట్ర ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసిందో కనబడుతుంది. ప్రభుత్వం వైఖరి సక్రమంగా లేదైనప్పటికీ , రాష్టంలో ఉండే ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వ హాస్టల్లో కనీసం మౌలిక వసతులు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే. లక్ష్మణ్, జిల్లా నాయకులు సురేష్. మధు. చంటి. రఘు. ఆనంద్. రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

.ఎస్సీ, ఎస్టీల సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్ : మంత్రి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఎస్సీ, ఎస్టీల సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్ గా నిలుస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్లే ఎస్సీ ఎస్టీల సంక్షేమం సాధ్యమవుతున్నదని ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వి.సి హల్ లో నిర్వహించిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అందరికే విద్యనందించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో గురుకులాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. దళిత బంధు పథకం ద్వారా పేద ఎస్సీలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఎస్సీ, ఎస్టీలు పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, సచివాలయానికి బాబా సాహెబ్ పేరు పెట్టి ఆ మహనీయుని అడుగుజాడల్లో ఈ ప్రభుత్వం ఉందని చాటి చెప్పినట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ,ఎస్టీలపై దాడులకు సంబంధించిన కేసుల విషయంలో నష్టపరిహారం వెంటనే అందే విధంగా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై వేధింపులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2014 కన్నా ముందు ఎస్సీ,ఎస్టీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. వివిధ అంశాలపై ప్రజలను చైతన్యం చేయడం వలన సమస్యలు తగ్గాయని అన్నారు. అధికారులు సైతం మానవీయ కోణంలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రవినాయక్,జిల్లా ఎస్పీ నరసింహులు , అడిషనల్ ఎస్పీ రాములు, అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి పాండు, డీఆర్‌డీఓ యాదయ్య, ఆర్డీఓ అనిల్ కుమార్, డిటిఓ చత్రు నాయక్, ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలయ్య, బాలరాజ్, కావలి కృష్ణ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ సాధనే ధ్యేయం

- రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ

నవతెలంగాణ -మహబూబ్ నగర్

పాత పెన్షన్ సాధన ధ్యయంగా పనిచేస్తున్నామని సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం శ్రీతప్రజ్ఞ అన్నారు. ఆదివారం పాత పెన్షన్ సాధనా సంకల్ప రథయాత్రలో భాగంగా భారీ సంఖ్యలో సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి క్లాక్ టవర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు .రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ హాజరై బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. గడియారం చౌరస్తాలో జరిగిన సభలు వారు మాట్లాడుతూ ఇప్పటివరకు ఆరు రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు అయిందన్నారు. ఏడవ రాష్ట్రంగా మన రాష్ట్రం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ ఆగస్టు 12న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్ర నాయక్, సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, కోశాధికారి ఈడిగ నరేష్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి, ప్రధాన కార్యదర్శి కేఎం చంద్రకాంత్, కోశాధికారి రాఘవేంద్ర, పీఆర్టీయూ నాయకులు నారాయణ గౌడ్, రఘురాం రెడ్డి, రాఘవ, టిజియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నాయక్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షులు సునీల్, ఎస్టియు నాయకులు వెంకటేష్ , తాహేర్, యూటీఎఫ్ నాయకులు భాస్కర్,టీటీయూ జుర్రు నారాయణ సంఘం జిల్లా అధ్యక్షులు సాయిలు గౌడ్, క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ నాయకులు నరేందర్,మహేశ్వర్ రెడ్డి,మున్ని, ఇందిరా పాల్గొన్నారు



దేశవ్యాప్తంగా గొర్రెల పంపిణీ పథకం

- అన్నం పెట్టిన ప్రభుత్వానికి అండగా ఉండాలి
- మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశ ప్రజలందరికీ అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కృత నిశ్చయంతో ఉన్నారని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో కురుమ, యాదవుల సంక్షేమ కోసం ప్రవేశపెట్టిన ఉచిత గొర్రెల పంపిణీ పథకాన్ని దేశమంతా అమలు చేసేందుకు కేసీఆర్ ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టరేట్ సమీపంలో ఏర్పాటు చేసిన రెండో విడత ఉచిత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మహబూబ్ నగర్ రూరల్ మండల పరిధిలోని జైనల్లీపూర్, కోడూరు, మాచన్ పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 18 యూనిట్ల గొర్రెలను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులనుదేశించి ఆయన ప్రసంగించారు... స్వాతంత్రం వచ్చిన తర్వాత నుంచి కులవృత్తులను ఆదుకున్నది సీఎం కేసీఆర్ మాత్రమేనని మంత్రి తెలిపారు. అన్ని కులవృత్తులను ప్రోత్సహించి వృత్తిదారుల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఒకప్పుడు ఆదివారం వచ్చిందంటే చాలు వందల సంఖ్యలో ఇతర రాష్ట్రాల నుంచి గొర్రెలను తీసుకొచ్చి స్థానికంగా విక్రయించే వారిని... అయితే ఉచిత గొర్రెల పంపిణీ పథకం ప్రవేశపెట్టిన తర్వాత స్థానికంగానే గొర్రెల సంపద భారీగా పెరిగిందని మంత్రి వెల్లడించారు. కురుమ, యాదవుల జీవితాల్లో కేసీఆర్ గొప్ప మార్పును తీసుకువచ్చారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల ఏర్పాటు ద్వారా బడుగు బలహీన వర్గాలకే కాకుండా అగ్రవర్ణాల్లోని పేదలకు కూడా కేజీ టు పీజీ విద్య ఉచితంగా అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి ఉచిత 24 గంటల విద్యుత్తు, తదితర పథకాలతో సీఎం కేసీఆర్ అన్న దాతకు అండగా నిలిచాడన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందుతున్న వారంతా ఈ ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తించాలని, గతానికి నేటికీ తేడాను గమనించాలని మంత్రి కోరారు. సంక్షేమ పథకాలు అంది ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటే ఓర్వలేని కొందరు ప్రతిపక్ష నేతలు ఈ పథకాలను ఎలాగైనా పోగొట్టాలని కుట్రతో విద్వేషాలు రాజేస్తున్నారని మంత్రి విమర్శి ంచారు. ఇలాంటి అభివృద్ధి విఘాతకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ముడా డైరెక్టర్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జీ జీ హెచ్ సలహామండలి సభ్యుడు సత్యం యాదవ్, పశుసంవర్ధక శాఖ ఏడీ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

అక్క మహాదేవి గుహల వద్ద పర్యాటక అభివృద్ధి : మంత్రి



కర్ణాటక, మహారాష్ట్ర భక్తులతో పాటు లింగాయత్‌లకు ఎంతో పవిత్రమైన అక్కమహాదేవి దేవాలయం గుహల వద్ద పర్యాటకంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడ తామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. స్థానిక సుదర్శన్ కన్వెన్షన్ లో వీరశైవ లింగాయత్ వధూవరుల పరిచయ వేదిక - 2023 కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై.. వారి మ్యాట్రిమోనీ వెబ్సైట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇప్పటికే రూ. 1.60 కోట్ల పర్యాటక శాఖ నిధులతో కృష్ణానదిని ఆనుకుని ఉన్న అక్కమహాదేవి గుహ వద్ద మెట్లు, జెట్టి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహబూబ్ నగర్ లో వీరశైవ లింగాయత్ వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేయడం మంచి పరిణామమని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాతే రాష్ట్రంలో అధికారికంగా బసవేశ్వరుని జయంతి నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి బసవ భవన్ 3 వేల గజాల్లో బ్రహ్మండంగా నిర్మించామని తెలిపారు. ట్యాంక్ బండ్ పై బసవేశ్వరుని విగ్రహం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ కోకాపేట్ లో రూ.200 కోట్ల విలువైన భూమి, నిధులు ఇచ్చి బసవ భవన్ నిర్మించామని... ఆత్మగౌరవ భవనాలకు తెలంగాణ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నదన్నారు. బలహీన వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. వీరశైవ లింగాయత్ లను ఓబీసీ లో చేర్చేందుకు బీఆర్ఎస్ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జేపీఎన్సీఈ కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్, వీరశైవ లింగాయత్ ప్రముఖులు వజ్రాలింగం, శంకర్ లింగం, పోకల శివుడు, వీరన్న, నాగభూషణం, మహేశ్వర స్వామి, రమేష్, పాల్గొన్నారు

మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం

- రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్
- జిల్లా కేంద్రంలో ముస్లిం డిక్లరేషన్ సభ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

దేశంలో మతతత్వశక్తులకు వ్యతిరేకంగా కలిసి ఐక్యంగా పోరాడుదామని రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హెచ్ కేజీఎన్ ఫంక్షన్ హల్ లో ముస్లిం సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ముస్లిం డిక్లరేషన్ సభ నిర్వహించారు. సభలో ముఖ్యవక్తగా పాల్గొన్న హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్లకు లాభం చేకూరుస్తున్నారని అన్నారు. కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. కేంద్రంలోని పలు బిల్లులకు కేసీఆర్ మద్దతు పలికారన్నారు. బీజేపీ-బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని కేంద్ర హెూంశాఖమంత్రి అమిత్ షా మాట్లాడుతున్నరని, మరి సీబీఐ, ఈడీలచే ఎందుకు విచారణ చేయించడం లేదని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలన్నారు. మైనార్టీలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని కోరారు. ముస్లిం సంఘాల జేఏసీ కన్వీనర్ ఎండి. సలీం, కోకన్వీనర్ సైబాబ మాట్లాడుతూ ముస్లింలకు కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నో సమావేశాలు నిర్వహించి 22 అంశాలతో కూడిన ముస్లిం డిక్లరేషన్‌ను రూపొంది ంచినట్లు తెలిపారు. ప్రధాన పార్టీలు తమ మ్యాని ఫెస్టోలో ముస్లిం డిక్లరేషన్ ను పొందుపరచాలని డిమాండ్ చేశారు. అల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్ మాట్లాడుతూ ముస్లిం జనాభా పరంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, ఎండి అన్సారీ, యూనుస్ పర్వేజ్ తదితరులు మాట్లాడారు. అనంతరం ముస్లిం డిక్లరేషన్ బుక్ లెట్ ను ఆవిష్కరించారు. సమావేశంలో అల్ మెవా రాష్ట్ర అధ్యక్షులు ఫారుఖ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు వహీద్ షా, కార్యదర్శి ఎ.ఎ.రశీద్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇష్రత్ అలీ, మహ్మద్ అయుబ్,-టీఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం.ఖలీల్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఫయాజ్, నాయకులు సాదిక్, తాహెర్, ఆజీజ్, నిజాముద్దీన్, రహ్మాన్ సోఫి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నారాయణపేట
గద్వాల
2
సోమవారం 31 జూలై 2023



వర్షంతో .. మునిగిన పంటలు

- ఆందోళనలో రైతులు
- పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి



ఉండవల్లి : అల్పపీడన ప్రభావం కారణంగా (తుఫాన్) ఇటీవల ఎడతెరిపీ లేకుండా కురిసిన ముసురు వర్షానికి పొలాల్లోకి నీరు చేరింది. పత్తి పంటలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. అలాగే పలు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగులు, వంకలు నిండిపోయాయని ఒకపక్క ఆనందం వ్యక్తం చేస్తున్న మరోపక్క పంటలు దెబ్బతినడంతో ఖరీఫ్ పంటలు కష్టంగా మారాయని రైతులు వాపోతున్నారు. మొదటిసారి విత్తనాలు విత్తన వర్షాలు లేక విత్తనాలు మొలకెత్తక పోవడంతో రెండో మారు మొలికెత్తిన విత్తనాలు నీటిలో మునిగిపోవడంతో తీవ్రనష్టం వాటిల్లిందని పలువురు రైతులు వాపోయారు.

దెబ్బతిన్న రోడ్లు..



వర్షాలకు రోడ్లు దెబ్బతిని రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. నాలుగు రోజుల నుంచి ఎడతెరిపీ లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లు పూర్తిగా ధ్వంసమై గుంతలుగా మారడంతో నీరు నిలువ ఉంటుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానవపాడు నుంచి అల్లంపూర్ చౌరస్తా కొచ్చే రోడ్డు గుంతల మయంగా మారింది. అలంపూర్ చౌరస్తా నుంచి లింగనాయకి వెళ్లే రోడ్డు దుస్థితి బైరాపురం బసాపురం మీదికి వెళ్లే రోడ్డు పరిస్థితి పూర్తిగా దెబ్బతిని సమీప గ్రామాల్లోని ప్రజలతోపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉన్నతాధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు పేర్కొంటున్నారు. నష్టపోయిన పంట లపై అంచనా వేసి పంటనష్టం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని రైతులు సుంకన్న, మద్దిలేటి ,వెంకటరాములు, వెంకటేశ్వర్లు కోరుతున్నారు.

జూరాలకు తగ్గిన వరద.. గేట్లు మూసివేత





ఆత్మకూర్ : అమరచింత మండలంలోని జూరాల ప్రాజెక్టుకు ఆదివారం వరద ప్రభావం తగ్గ డంతో ప్రాజెక్ట్ అన్ని గేట్లను అధికారులు మూసి వేశారు. కేవలం విద్యుత్ ఉత్పత్తికి, సాగునీటికి ఉప యోగపడే కాలువలకు నీటిని ఎడమ, కుడి కాలువల ద్వారా నీటిని వదులుతున్నారు.

పెరిగిన సందర్శకులు తాకిడి..

జూరాల ప్రాజెక్టుకు సందర్శకులు తాకిడి పెరి గింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ప్రాజె క్టును తిలకించేందుకు ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. ఆత్మకు, గద్వాల్, మక్తల్, ప్రదే శాలకు నిరంతరం ఆర్టీసీ బస్సులు తిరుగుతాయి, అయితే వాటికి కూడా ఇబ్బంది తప్పడం లేదు. దాదాపు ట్రాఫిక్ నుంచి బయటపడడానికి అరగంట సమయం పడుతుంది.

కిటకిటలాడిన చాపల కొట్లు..

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులతో జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ కింది భాగంలో వెలి సిన చేపల కోట్లు కిటకిటలాడాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు ఎక్కువగా చేపల కూర చేసుకుని, కాల్చిన చేపలు ఆరగించారు.

పోలీసుల బందోబస్తు..

వనపర్తి,గద్వాల పోలీసులు ప్రాజెక్టులో ఆదివారం బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రాజెక్టుకు ఇరువైపులా సూచనలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నదిలోనికి ఎవరు ప్రవేశం చేయరాదని ,నదిలో స్నానం ఆచరించరాదనీ, చేపల పట్టరాదని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు .ప్రాజెక్టు కింది భాగంలో చూడడానికి వెళ్లేందుకు ఎవరిని వెళ్లనీ యకుండా కొద్ది దూరంలోని కంప చెట్లు వేయడం జరిగింది.

యూసీసీ దేశానికి అవసరం లేదు

- ప్రజా సాంస్కృతిక వేదిక రాష్ట్ర కార్యదర్శి భూపతి వెంకటేశ్వర్లు



వనపర్తి : భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశం ప్రపంచ దేశాలలోనే ప్రత్యేకమైనదని, అలాంటి దేశానికి యూసీసీ అవసరం లేదని ప్రజా సాంస్కృతిక వేదిక రాష్ట్ర కార్యదర్శి భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టీఎస్జీవో కార్యాలయంలో జన విజ్ఞాన వేదిక, తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదికల ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక రాష్ట్ర కార్యదర్శి , జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్, జిల్లా కార్యదర్శి బీ. నరేందర్, ప్రవీణ్, అయోధ్య రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... భారతదేశంలో నివసిస్తున్న ప్రజల అభిప్రాయాలకు, ఆచార వ్యవహారాలకు వ్యతిరేకంగా యూసీసీ పేరుతో ఒక కొత్త చట్టాన్ని తీసుకొచ్చి భిన్నత్వంలో ఏకత్వం అనే భావన ను రూపుమాపాలని చేసే ప్రయత్నం మంచిది కాదని అన్నారు. కుటుంబ పరమైన అంశాలతో ముడిపడి ఉన్న యూసీసీ చట్టం అనవసరమని అన్నారు. అమెరికా లాంటి దేశంలోనే 50 రాష్ట్రాలు ఉండగా 50 చట్టాలు అమలులో ఉన్నాయని, ప్రపంచానికే పెద్దన్నగా వ్యవహరిస్తున్న అమెరికాలాంటి అభివృద్ధి చెందిన దేశాల్లోనే యూసీసీ లాంటి చట్టాలు లేవని గుర్తు చేశారు. దేశంలో జర్నలిజం సంక్షోభంలో ఉందని, ఎవరైనా నిజాలను రాయాలని చూసేవారికి వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజలందరినీ ఆర్థిక, సామాజిక, రాజకీయాలలో సమానత్వం, అభివృద్ధి చెందే విధంగా చట్టాలు రూపొందిస్తే బాగుంటుందని, దేశంలో అలజడి సృష్టించేటువంటి చట్టాలను ఉపసంహరించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక, తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక నాయకులు, మేధావులు, విద్యావంతులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సాయం మరువలేనిది

కొత్తకోట : మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామానికి చెందిన కృత్రిమ చేయి బాధితుడు మన్నెం గతంలో తన పరిస్థితిని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి రూ.1లక్ష 50వేలు ఎల్ఓసి ఇప్పించడం జరిగింది. ఇటీవల కృత్రిమ చేయిని అమర్చుకొని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని కలిసిన సందర్భంగా ఎమ్మెల్యేతో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, వడ్డేరాములు, కొన్నూర్ అనంత జయంతి, మహేష్ యాదవ్, అచ్యుతరెడ్డి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా వాకిటి శ్రీధర్

వనపర్తి : భారత్ రాష్ట్ర సమితి వనపర్తి జిల్లా అధికార ప్రతినిధిగా మున్సిపల్ వైస్ చైర్మన్ వాగటి శ్రీధర్‌ను నియమించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్తగా వంగూరు ప్రమోద్ రెడ్డిని నియమించారు. వనపర్తి పట్టణ సమన్వయ కర్తగా అరుణ్ ప్రకాష, సీనియర్ సమన్వయకర్తగా రాములు యాదవ్ నియమించమన్నారు. ప్రతి గడపకూ ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. 60 ఏళ్లలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలో కేసీఆర్ గారి నాయకత్వంలో జరిగిందన్నారు.నాయకులకు నూతన బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

అద్దె భవనాల్లో .. అంగన్‌వాడీ కేంద్రాలు

- ఇబ్బందుల్లో అంగన్‌వాడీ టీచర్లు, పిల్లలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- సొంతభవనాలు నిర్మించాలని పిల్లల తల్లిదండ్రులు వేడుకోలు



గట్టు : మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. రాష్ట్రం వచ్చినా.. జిల్లా ఏర్పడిన కానీ విద్యలో మాత్రం ఏమాత్రం మార్పు రాలేదు. గట్టు మండలంలోని మొత్తం 73 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. మినీ అంగన్వాడీ కేంద్రాలు కలిపి మొత్తానికి 78 ఉన్నాయి. అందులో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత బిల్డింగ్లు ఉన్నవి 27 మాత్రమే. అందులోని ఉన్న 29 భవనాలు అద్దె భవనాలలో, 17 కమ్యూనిటీ హాల్లో టీచర్లు విద్యార్థులకు బోధిస్తున్నారు. అంతేకాకుండా గట్టు మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు ఒకటి నుంచి మూడు సంవత్సరాల్లోపువారు 20083 మంది పిల్లలు ఉన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాలు వరకు 200464 మంది పిల్లలు ఉన్నారు. మొత్తం జీరో నుంచి అయిదు సంవత్సరాలు పిల్లలు 5322 మంది పిల్లలు ఉన్నారు. వీరిలో రెగ్యులర్ వచ్చే పిల్లలు మండలం మొత్తం 2018 మంది ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్నారు..కానీ ప్రభుత్వం మాత్రం విద్యపై మాత్రం చిన్నచూపు చూస్తూనే ఉంది. గట్టు మండలంలోని అంగన్వాడీ సెంటర్లకు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇందులో కొన్నింటికి అద్దె భవనలో సరిపోవడం లేదని.. కొన్ని గ్రామాల్లో ఒక అంగన్వాడీ సెంటర్లో రెండు ఏర్పాటు చేస్తేనే పిల్లలకు పౌష్టికాహారం విద్యను అందిస్తున్నారు. మరి కొన్ని గ్రామాల్లో అద్దె సరిపోవడం లేదని ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. అంగన్వాడీ సెంటర్ లోని పిల్లలకు బోధించాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి పెట్టి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేద ప్రజలకు అండగా.. బీఆర్ఎస్

- ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి
- త్వరలోనే ఇండ్ల పట్టాల పంపిణీ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల్



గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గతంలో గద్వాల పట్టణం ఎలాంటి అభివృద్ధికి నోచుకో లేకపో యిందన్నారు. పట్టణంలో సరైన మౌలిక సదుపా యాలు లేక రోడ్డు డ్రైనేజీ నిర్మాణం, నీటి సౌకర్యం లేక ప్రజలు ఎన్నో ఇబ్బం దులను ఎదుర్కోవడం జరిగిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నేతృ త్వంలో గద్వా ల పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అనేకమైన సంక్షేమ పథకాలను మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారుడు లబ్ధి పొందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లో గద్వాల టౌన్ డ్రైనేజీల నిర్మాణం, సీసీ రోడ్లు , పార్కులు, ఏర్పాటు చేసినట్లు వివరించారు. గతంలో ఎన్నడు లేనివిధంగా గద్వాల మున్సిపాలిటీగా చేసుకోవడం జరిగిందన్నారు. వీటితోపాటు ప్రత్యేకంగా గద్వాలలో కొత్త బస్టాండ్ ,ఇంటిగ్రేడ్ మార్కెట్, ఆడిటోరియం, ప్రధాన రహదారిలో బీటీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ఆర్ ఓ బీ ఫ్లై ఓవర్, 300 పలకల ఆసుపత్రి నర్సింగ్ కాలేజ్ మెడికల్ కాలేజ్, అనేక అభివృద్ధి గద్వాల పట్టణంలో చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో గద్వాల పట్టణాన్ని రాష్ట్రంలోని నెంబర్ వన్ తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తామన్నారు. గతంలో విద్య వైద్య రంగంలో గద్వాల ప్రాంతం చిట్టచివరిగా ఉండేదని, నేడు తెలంగాణ రాష్ట్రంలో గద్వాలలో విద్యాపరంగా గురుకుల పాఠశాలలు కస్తూర్బా పాఠశాలలు, డిగ్రీ కాలేజీ పీజీ కాలేజీ ,నర్సింగ్ , మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి గద్వాలలో చదువుకునే విధ ంగా అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. గద్వాల అన్ని రకాల వైద్యులకు సంబంధించి పరికరాలు వైద్యులు అందుబాటులో ఉండి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క కార్య కర్తలను కాపాడు కుంటామని డబల్ బెడ్ రూమ్ లో ఇల్లు రాని వారికి త్వరలోనే గృహలక్ష్మి పథకంలో , ప్రాధాన్యత కల్పిస్తూ, ఇంటి పట్టాలను కూడా త్వరలోనే అందిస్తామని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వం భవిష్యత్‌లో ఇలాగే కొనసాగాలని మరొక్కసారి సీఎం కేసీఆర్‌ని, నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ , గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కౌన్సిలర్స్ , కో ఆప్షన్ నెంబర్, బీఆర్ఎస్ సీనియర్ నేత కోడిగుడ్ల సలా ం, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్వీపర్ల మండల కమిటీ ఎన్నిక



గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో పాఠశాల స్లీపర్లు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కమిటీకి జిల్లా అధ్యక్షులు రామలింగయ్య ఆధ్వర్యంలో గట్టు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చింతలకుంట గ్రామానికి చెందిన నర్సింలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మల్లయ్య, సహాయ కార్యదర్శిగా సోమన్న , కోశాధికారిగా అబ్దుల్ బాబు ని ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఉమ్మడి జిల్లాల్లో ధర్నా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. నెల నెల 1623 మరికొందరికి 4000 ఇస్తున్న ప్రభుత్వం స్వీపర్లకు మాత్రం పెట్టించాకరీ చేస్తున్నది చట్ట ప్రకారం కోర్టు ఆదేశాల మేరకు రూ. 27 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వేతనాలను పెంచాలని కోరారు.

విద్య సమాజ అభివృద్ధికి పునాది

- మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళీ

నవ తెలంగాణ - జోగులాంబగద్వాల

ఆదివారం పరివార్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణలో సదువు ఎట్లుంది.. ఎట్లుండాలె అనే సమావేశం నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతితులుగా హాజరైన ఆకునూరి మురళీ మాట్లాడుతూ తెలంగాణ లో విద్యా వ్యవస్థ అంతరిస్తు వస్తుందని ఏ ప్రాథమిక పాఠశాల నుంచి చూసిన కనీస సదుపాయాలు కరువయ్యాయని వాపోయారు. కొఠారి కమీషన్ నివేదిక ప్రకారం బడ్జెట్ లో 20శాతం కేటాయించాలి..కానీ 6.4శాతం కేటాయిస్తుందని, కమీషన్ నివేదిక కన్న ఇంకా తక్కువ బడ్జెట్‌తో తెలంగాణ వ్యాప్తంగా ఒక్కటేగాక దేశ వ్యాప్తంగా జాతీయ విద్య విధానంలో ప్రవేశపెట్టే సంపూర్ణ నివేదిక ఒకటుందని, దీంతో ఈ రాష్ట్రం విద్య విధానం ఇతర దేశాలతో పోటీ పడవచ్చని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్య నుంచి డిగ్రీ స్థాయిదాకా ఉచిత విద్య అమలు చేయవచ్చని పేర్కొన్నారు.

సదువుపై పోరాటం చేయాలి..

ఈ తెలంగాణను దొరలు ఏలుతుండ్రు అని.. దొరలకు పేదలు సదివితే నొచ్చుకుంటరన్నారు. ముందుగా వ్యవస్థ చైతన్యం కావాలంటే విద్య వ్యవస్థ మీద పోరాటం చేసి నూతన విద్యాతోనే తెలంగాణ ఆవిర్భావం జరుగుతుందని తెలంగాణ క్రాంతిదళ్ అధ్యక్షులు డా.పృథ్వీరాజ్ యాదవ్ అన్నారు.

విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించారు..

నడిగడ్డను ఏలిన పాలకులు బహుజన బిడ్డలు సదువుకుంటే సలాం కొట్టరని, మా వెంట తిరగరని, మేము ఎవరికీ చెప్తే వాళ్లకు ఓటేయ్యకుండా చైతన్యం అవుతూ నూతన సమాజాన్ని నిర్మించుకొని దోపిడీని , ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తారనే ఉద్దేశంతో ఈ ప్రాంత పాలకులు కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ ఎద్దేవాచేశారు. పిల్లల్ని ఉన్నతంగా చదివిస్తూ రేపటి సమాజంలో ప్రభావవంతంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు, తిమ్మప్ప విజయన్న, అలంపూర్ విద్యార్థి నాయకులు వీరేష్ నాగేష్ కవి అవనిశ్రీ ,రంగ స్వామి, నేతన్న, రాముడు, గోవింద్, బలరాముడు, ప్రేమ్ రాజు , బలిజరాజు, మేధావులు, ఉపాధ్యాయ ఉద్యోగులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయం ప్రారంభం..

ధరూర్ : నడిగడ్డ హక్కుల పోరాట సమితి నూతన కార్యాలయాన్ని





ఆదివారం ఆకునూరి మురళి మాజీ ఐఏఎస్. ఎస్డీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ , డాక్టర్. సంగంరెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ , నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికీ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మహనీయులు మహాత్మా జ్యోతిరావు, సావిత్రి భాయి పూలే, డాక్టర్. బీఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ , ఎస్డీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఆకునూరి మురళి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాలను ఐక్యం చేస్తూ అనేక సమస్యలపై పోరాటం చేస్తున్న నడిగడ్డ హక్కు ల పోరాట సమితికి ,నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్‌కి,నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండలకేంద్రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయాన్ని తమ చేతుల మీదుగా ప్రారంభించడం హర్షణీయమన్నారు. డాక్టర్. సంగంరెడ్డి పృథ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఉద్యమాల పురిటిగడ్డ ఈ నడిగడ్డ ప్రాంతమని, ప్రశ్నించే గొంతుకగా ఈ నడిగడ్డ ప్రాంతంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అనేక సమస్యలపై పోరాడుతూ ముందుకు సాగుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో బహుజన జెండా ఎగరడానికి నడిగడ్డ ప్రజలు కృషి చేయాలని కోరారు. జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాల తరపున ప్రజల ఆశీర్వాదంతో విద్య,వైద్యం,సంక్షేమం,అభివృద్ధికై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాటం చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు ఆలూరు వెంకట్రాములు, పరశురాముడు,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, తిమ్మప్ప, కార్యదర్శులు రాము, సీఎం. రాము, సహాయ కార్యదర్శి రామకృష్ణ, తిప్పన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంతన్న, గ్రామ అధ్యక్షుడు అడివి ఆంజనేయులు, కృష్ణ, జగదీష్, కె.కృష్ణ, కిష్టన్న, వెంకటేష్, బరాస ఆంజనేయులు, దరెప్ప, నర్సింహులు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు కిష్టన్న, భూపతి, గోపాల్, చిన్నరాముడు, సర్వేష్, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, కె.టి.దొడ్డి మండల సమన్వయ కర్తలు అంజి, భీమన్ గౌడ్ ,దస్తగిరి గౌడ్, ఏసన్న నాయకులు నాగేష్, రాములు, వీరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



సరళ సాగర్ నీటి విడుదల..

ఆత్మకూర్ : మదనపురం మండలంలోని సరళసాగర్ ప్రాజెక్టు నుంచి ఆయకట్టు రైతులకు ఆదివారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రైతులు ఐట్టి నీటిని పంటలకు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



కొత్తకోట : మండలంలోని కని మెట్ట గ్రామం పాలెం గ్రామం నిర్వేన్ గ్రామం రైతులందరూ కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని ఆదివారం ఘనంగా సన్మానించారు. శంకర సముద్రం 19 ప్యాకేజ్ కెనాల్ పొలాలకు నీళ్ల పోవడానికి మోటార్ల కోసం పది లక్షల నిధులు ఇచ్చిన సందర్భంగా సన్మానించారు. మోటర్లు ద్వారా నీళ్లు రావడానికి రైతుల ఇబ్బందులు తొలగిపోయిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. 19 ప్యాకేజ్ కెనాల్ లో జమ్మూ ఉన్నందువల్ల అది తొలగించడానికి రైతుల విన్నపం మేరకు.. కెనాల్ పూడికతీతకు రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, సింగల్ విండో అధ్యక్షులు వాసుదేవారెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు కొండారెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, సర్పంచులు ఆకుల శ్రీనివాసులు, గాదం పరమేష్ ,రామ కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, మైబు గులాబీ గోవిందు, నాయకులు గాడిల ప్రశాంత్, అలీమ్, కోటేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, అయ్యన్న, సురేష్ యాదవ్, పరుశరాములు, బాల కొండయ్య, మన్నెంకొండ, వెంకటన్న గౌడ్, మోహన్ కుమార్, సాయి దాబారాజు, రామకృష్ణ, దూత మన్నెంకొండ, కురుమూర్తి మేస్త్రి, రాములు, బాలయ్య, కని మెట్ట, పాలెం, నిర్విన్, గ్రామాల రైతులు మాసులు, నరుకుల రమేష్ ,ఆకుల శ్రీనివాసులు , కావలి కురుమూర్తి, నరుకుల వెంకటయ్య,నరుకుల రవి ,సింగం శ్రీనివాసులు, డోలు కురువన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

మండలం నాటవెళ్లి సర్పంచ్ లావణ్య అత్తమ్మ, తెరాస సీనియర్ నాయకులు ఎద్దుల నాగేష్ తల్లి ఎద్దుల లక్ష్మీ దేవమ్మ మృతి చెందారు. ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆమె భౌతిక దేహానికి పులమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే తోపాటు జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల సవరమ్మకు ఘన నివాళి

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని దళితవాడలో ఈ మధ్యకాలంలో ఎం ఎస్ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ గారి మాతృమూర్తి గద్వాల సవరమ్మ అనారోగ్యం కారణంగా స్వర్గస్తురాలైన విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదివారం వనపర్తి పట్టణంలోని గద్వాల కృష్ణ నివాసానికి విచ్చేసి కీర్తిశేషులు గద్వాల సవరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద కృష్ణ తో పాటు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేశవులు, ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు గంధం గట్టయ్య, గంధం నాగరాజు స్సీఎం ఈ ఎఫ్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్ గంధం రత్నయ్య, మహాజన పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు డి.రవిప్రసాద్ తదితరులు పాల్గొని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి : తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేదంటే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టాల్సి వస్తుందని సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల చేపట్టిన సమ్మె ఆదివారానికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ కార్మికులు గత 25 రోజుల నుంచి సమ్మె చేసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పాత రెండేళ్ల జీతాలు కూడా ఇవ్వనందున నిరసన తెలుపుతూ ఆకులు, అలములు తింటూ నిరసన తెలుపుతూ సమ్మె కొనసాగించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జేఏసీ తో చర్చలు జరిపి జీపీ కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. లేనిచో చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులంతా సిద్ధ మవుతున్నారని, ప్రగతి భవన్ ముట్టడించనున్నట్లు హెచ్చరించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకులు హన్మంతు,పరశురాములు, శ్రీనివాసులు, బాలకృష్ణ ,స్వామి, నర్సమ్మ ,రాములు పాల్గొన్నారు.



మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

కందనూలు : మణిపూర్‌లో జరుగుతున్న హింస దమనకాండ, దుర్మార్గ చర్యలకు పాల్పడ్డ హంతకముఠాలపై చర్యలు తీసుకోవాలని, శాంతిని నెలకొల్పాలని ప్రజలకు రక్షణ కల్పించాలని నాగర్‌కర్నూలు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పెబ్బేటి మల్లికార్జున్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని సీఎస్ఆర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక, తెలంగాణ సాహితీ, వెన్నెల సాహిత్య అకాడమీ, తెలంగాణ అరసం సంయుక్త ఆధ్వర్యంలో మణిపూర్ దమనకాండపై కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన సంఘటన దేశ సమగ్రతకు మచ్చ లాంటిదని బలహీన వర్గాల వారిని గిరిజనులని అమాయక ప్రజల్ని ఆడబిడ్డలను హింసించడం అమానవీయమన్నారు. మైనార్టీలపై దాడులు చేయటం మనువాదన లక్ష్యంగా సాగుతున్నదన్నారు. అనంతరం జిల్లా కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు డి.రాములు, అంబేద్కర్ ఐడియాలజీ కార్యదర్శి ఓ.శోభన్‌బాబు మాట్లాడారు. మణిపూర్‌లో మృతి చెందిన ప్రజలకు రెండు నిముషాలు మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. కవి సమ్మేళ నంలో అర్కల రాజేష్, ఎదిరేపల్లి కాశన్న, బోనాసి తిరుపతయ్య, కాశీదాస్, రూప, కల్వకోలు మద్దిలేటి, ముచ్చర్ల దినకర్, కందికొండ మోహన్, వనపట్ల సుబ్బయ్య, భానుచందర్, వల్లభాపురం జనార్ధన్, ఖాజా మైనద్దీన్, ప్రమోద్‌కుమార్, రాజశేఖర్, భరద్వాజ్, కోట్ల గౌతమ్, కవులు, కళాకారులు దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన మణిపూర్ మహిళల నగ్న ఊరేగింపును నిరసిస్తూ ఈ దుర్మార్గ ఘటనకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. సాధారణ జనజీవనం అస్తవ్యస్తంగా మారిన మణిపూర్‌లో సాధారణ స్థితిని సత్వరమే పునరుద్ధరించాలన్నారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని కవులు తమ కవితలు, పాటల ద్వారా కవితా గానం చేశారు.



తాలూక ఉపాధ్యక్షునిగా నాగరాజుగౌడ్

నవ తెలంగాణ -వెల్దండ



కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం ఉపాధ్యక్షుడిగా వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన తిర్మనిదాస్ నాగరాజు గౌడ్ ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా అమనగల్లు పట్టణంలో నిర్వహించిన గౌడ సంఘం సమావేశంలో తాలూకా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెల్దండ మండలం నుంచి మండల గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు గౌడ్‌ను తాలూకా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం నాగరాజు గౌడ్‌ను గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసిగండి శ్రీనివాస్ గౌడ్, వెల్దండ మండల గౌడ సంఘం అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్‌లు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. గౌడ సంఘం రాష్ట్ర, జిల్లా, తాలుక కమిటీలకు నాగరాజు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవ తెలంగాణ- పదర

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్య అవసరాల కోసమే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అందజేస్తున్నట్లు నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. హైదరాబాదులో ఆదివారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తులసిరామ్ నాయక్‌కు రూ.60వేల చెక్కుని అందజేశారు. పేద ప్రజలు ఖరీదైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించినప్పుడు ఆయన ఖర్చులను సీఎం సహాయనిధి నుండి అందజేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రభుత్వం అనేక రకాల చర్యలు చేపట్టిందన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ కేసీఆర్ గెలుపు ఖాయమని ప్రజలలో ఆధరన రోజురోజుకు పెరుగుతుందన్నారు. వీరితో పాటు బీఆర్ఎస్ నాయకులు రాజారాం గౌడ్, బాపురావు, రవికుమార్ నాయక్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



నవతెలంగాణ - ఊరుకొండ

కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో జరగబోయే విశ్వరూప మహాసభ విజయవంతానికై ఊరుకొండ మండల కేంద్రం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి భారీగా తరలివెళ్లారు. జడ్చర్లకు బయలుదేరిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధార రాధాకృష్ణ, ధార బంగారయ్య పరశురాములు, బంగారు, శ్రీనివాసులు, రమేష్, నాగరాజు, మధు, శివ, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆగష్టు 2న కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ఆగష్టు 2న కొల్లాపూర్ నియోజకవర్గం కేంద్రంలోని మాధవాస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 10గంటలకు ప్రజాపార్టీ కొల్లాపూర్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశం ప్రజాపార్టీ కొల్లాపూర్ నియోజకవర్గం కన్వీనర్ బింగి సాయన్న యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రజాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు అంజియాదవ్(ఓయూ), స్టేట్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాపార్టీ నాయకులు, కార్యకర్తలు, కొల్లాపూర్ నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల ప్రజలందరూ పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

మైసమ్మ జాతరకు తగ్గిన భక్తుల రద్దీ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసి భక్తులు కోరిన కోరికలు తీర్చే తల్లి మైసమ్మ దేవత జాతర ప్రతి ఆదివారం నిర్వహిస్తారు. ఆదివారం మొహర్రం పండుగ ఉన్నందున, వర్షాలు కురిసి వెలసిన సందర్భంగా వ్యవసాయ పనులలో ఉండడంవల్ల భక్తుల రద్దీ తగ్గింది. మైసమ్మ దేవత ఉండి ఆదాయం రూ.60వేలు వచ్చిందని, దాదాపు 50వేల మంది మైసమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు మైసమ్మ దేవత ఆలయ ఈవో రంగారావు తెలిపారు.

డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న సీజేఆర్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు ఆదిరాల అన్వేష్‌గౌడ్ ఆహ్వానం మేరకు ఆయన బావ రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్ గౌడ్ కుమారుడి డోలారోహణ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావు పాల్గొన్నారు. రవికాంత్ గౌడ్ కుమారుడిని అక్షింతలు వేసి ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ యాదవ్, చిన్న కార్పాముల గ్రామ అధ్యక్షులు మురళిదర్‌రెడ్డి,పెంట్లవెల్లి మండల నాయకులు రామకృష్ణ గౌడ్, దేదీనేనిపల్లి గ్రామ నాయకులు కృష్ణ, ఆదిరాల గ్రామ అధ్యక్షులు రామస్వామి, కొండూరు గ్రామ నాయకులు రాముడు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి జూపల్లి భాస్కర్ రావు...!

- సీనియర్ నాయకునిగా నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడు

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌లోకి మరో సీనియర్ నేత రానున్నారు. చారకొండ మండలం జూపల్లి గ్రామానికి చెందిన భాస్కర్‌రావు అధికార పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం ఆయన వెల్దండ మండల సింగల్ విండో ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. పౌల్ట్రీ వ్యాపారంలో సక్సెస్ అయిన ఆయన 2008లోనే రాజకీయాల్లోకి వచ్చారు. చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యంలో చేరి కల్వకుర్తి నియోజకవర్గంలో అనుచర వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం ప్రజారాజ్యం టికెట్ మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్‌కు దక్కడంతో ఆయన ప్రజారాజ్యంకు రాజీనామా చేసి కొన్నాళ్లు స్తబ్దంగా ఉన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా పనిచేశారు. జూపల్లి గ్రామంలో జరిగిన ఉప ఎన్నికలలో వంశీచంద్‌రెడ్డికి మెజార్టీ ఓట్లు వేయించి ఆయన విజయంలో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత కొన్నాళ్లకు అధికార పార్టీలో చేరి సింగల్ విండో ఛైర్మన్‌గా బాధ్యలు తీసుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. ఆయన చేరికతో నియోజకవర్గంలో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందన్న అభిప్రాయం పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్‌లో జరిగే భారీ బహిరంగ సభలో ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. జూపల్లి భాస్కరరావును కాంగ్రెస్‌లో చేర్పించేందుకు వంశీచంద్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నించినట్లు తెలుస్తుంది.



పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ -కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీ బస్టాండ్ దగ్గర మాజీ ప్రధాని, భారత భాగ్యవిధాత పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, పీవీ నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ వాణీదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉయ్యాలవాడ దగ్గర సుఖజీవన్ రెడ్డి గార్డెన్స్‌లో జరిగిన బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత భాగ్య విధాత పీవీ నరసింహారావు అని అన్నారు. రాజీవ్‌గాంధీ పాలనలో భారతదేశం క్షీణించటం ప్రారంభమయ్యింది. ఆ తర్వాత పరిపాలించిన నేషనల్ ఫ్రంట్ పాలన వలన దివాలాకి దగ్గర్లో ఉండేది. 1991లో జరిగిన బాంబు దాడివలన రాజీవ్‌గాంధీ చనిపోవటం తో నరసింహారావు ప్రధాని అయ్యారు. 1991లో ఏమి చేయాలో తోచని పరిస్థితి. దేశం అంతా కనీసం 200యేండ్లు అప్పుల్లో కూరుకుపోయే దుస్థితి. మన దగ్గర ఉన్న నిల్వలు కనీసం రెండు వారాలపాటు దిగుమతులు చేసుకోలేని అగమ్యగోచరకరం. అప్పుల ఊబిలో కూరుకుపోయి దారీ తెన్నూ తెలియక కొట్టు మిట్టాడుతున్న దేశానికి పీవీ ప్రధాని అయ్యి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. లిబరలైజేషన్, గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్ అనే ఎల్‌పీజీ మంత్రంతో దేశ ఆర్థిక ప్రగతి గాడిన పడటమే కాదు, పరుగులు పెట్టించిన ఘనుడు పీవీ నరసింహారావు అన్నారు. మనదేశం ఆర్థికంగా, సామాజికం, సైనికపరంగా బలంగా ఉండ టానికి ప్రధాన కారణం పీవీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పీవీ నరసింహారావును ఘనంగా స్మరించుకోవడం. ఆయన శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆకులు తింటూ జీపీ కార్మికులు నిరసన

- ప్రభుత్వం దిగిరాకపోతే సమ్మెను ఉధృతం చేస్తాం
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు

నవతెలంగాణ-కందనూలు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలో పని చేస్తున్న 50వేల మంది గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ 25రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా గ్రామపంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని ఆయన మండిపడ్డారు. మరొకవైపు మల్టీ పర్పస్ విధానా న్ని తీసుకొచ్చి కార్మికులు ఏ పని చేయాలో ఏ పని చేయకూడదో తెలియని పరిస్థి తిలో ఉన్నారన్నారు. ప్రతి కార్మికునికి రూ.8,500 వేతనం ఇవ్వాల్సి ఉన్న ఒక కార్మి కుని వేతనాన్ని ముగ్గురికి పంచి కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటున్నారన్నా రు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికులతో చర్చ లు జరిపి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరొకవైపు రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరు తో కాలయాపనచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడి పారిశుద్ధ్యం లోపించి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న ప్రభుత్వ తమకేమీ సంబంధం లేదన్నట్లుగా పార్టీల్లో చేరికలు అంశంపై దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ వెంటనే స్పందించి కేబినెట్ సమావేశాలలో గ్రామపంచాయతి కార్మికుల సమస్యలపై వెంటనే చర్చించి సమస్యకు ముగింపు పలకాలని లేదంటే ప్రగతి భవన్ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కురుమయ్య, కాసిం, రాము, కృష్ణయ్య వెంకటరెడ్డి, తిరుపతయ్య, ఈ.సుబ్బు, ఆరిఫ్, వెంకటస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య, బార్ సావులు, భాస్కర్, వీరేంద్ర, నారాయణ, బాలస్వామి, అలివేల, మంగమ్మ తిరుపతమ్మ, కృష్ణమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్‌లో : గ్రామపంచాయతీ కార్మికుల విషయంలో సీఎం కేసీఆర్ మొండి వైఖరి వీడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేప ట్టిన సమ్మెకు ఆదివారం ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు కానుగుల దశ రథం, శంకర్, అర్జున్, మల్లేష్, హుస్సేన్, చంద్రయ్య, బాల మైసమ్మ పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్‌లో : కొల్లాపూర్ పట్టణంలో గ్రామపంచాయతీ కార్మికులు ఆదివారం నిర్వహిస్తున్న 25వ రోజు సమ్మెలో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు పాల్గొని గ్రామ పంచా యతీ కార్మికులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వరుడు, కొల్లాపూర్ నియోజక వర్గ బ్లాక్ అధ్యక్షులు రాముయాదవ్, టీపీసీసీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదర్‌పాషా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలకపల్లిలో : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో చేప ట్టిన సమ్మె ఆదివారం 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల సహా య కార్యదర్శి వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు రామకృష్ణ, టౌన్ ఉపాధ్యక్షులు రాజు, రాములు, లక్ష్మయ్య, చంద్రయ్య, రామస్వామి, పార్వతమ్మ, పోచమ్మ, పరశురాములు, అలివేల పాల్గొన్నారు.

వంగూర్‌లో : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదివారం గ్రామపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షు లు మౌగులాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్ర మంలో జనార్ధన్, బాల నారాయణ, లక్ష్మయ్య, రేణుక, రాఘవేందర్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ జేఏసీ పిలుపుమేరకు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షులు సిద్దయ్య, గ్రామపంచాయతీ కార్మికులు మదిలేటి, బిచ్చన్న, ఆనంద్ ,కే నరసింహ ,ఎస్ రాములు, జంపులు, ఉదయ్ కుమార్ ,మల్లేష్ , రవి ,రాఘవేందర్, ఎల్లమ్మ చెన్నమ్మ గౌరమ్మ ,బాలమ్మ ,చంద్రకల పలు మండల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఊరుకొండ : గ్రామాల్లో ప్రతినిత్యం వెట్టిచాకిరి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు పరశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం 25వ రోజు సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులందరూ మెడకు ఉరి తాళ్ల వేసుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలం గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు పరుశురామ్, ఉప అధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణయ్య, బాలయ్య, జంగయ్య, అల్లువేల, రాములు, కంఠం రాములు, బాలయ్య, ఇదమ్మ, మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.











స్కూల్ స్వీపర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- యూటిఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు వహీద్ ఖాన్
- 40 వ రోజుకు చేరుకున్న స్కూల్స్ స్వీపర్ల రిలే నిరాహార దీక్షలు
- పట్టించుకోని ప్రభుత్వం అవస్థలు పడుతున్న వైనం



నవ తెలంగాణ - కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ మండల పరిషత్ స్కూల్లో పనిచేస్తున్న స్వీపర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని వారికి వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని తెలంగాణ స్కూలు స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 40 రోజులకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు వహీద్ ఖాన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 160 మంది స్కూల్ స్వీపర్లు కేవలం 1623 అతి తక్కువ వేతనంతో బ్రతుకు బండి లాగిస్తున్నారని దీని మూలంగా ఆర్థికంగా చితికిపోయి స్కూలు స్వీపర్లు తీవ్రంగా నష్టపోయారని ఆయన అన్నారు జీవితాంతం విధులు నిర్వహిస్తూ మరణించిన స్వీపర్ల కుటుంబాలకు కనీసం పెన్షన్ సౌకర్యం కూడా లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు తెలంగాణ వస్తే మా ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని ఆశపడ్డ స్కూల్ స్వీపర్ల కునిరాశ మిగిలిందని ఆయన అన్నారు ప్రభుత్వం మాత్రం బడి ఉడిచే వారిని నీళ్లు పెట్టే వారిని గంట కొట్టే వారిని మరుగుదొడ్లు శుభ్రం చేసి వారిని మాత్రం నియమించడం లేదు స్వీపర్ లు ఉన్న దగ్గర ఇవన్నీ పనులు వారిచేతనే చేయిస్తున్నారు అంత దుర్మార్గమైన పరిస్థితుల్లో స్కూల్ స్వీకర్లు జీవితం కొనసాగుతున్న ప్రభుత్వ మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం సిగ్గుచేటు అయినా విషయమని ఆయన అన్నారు పాఠశాల స్వీపర్ల సేవలందుకొని అనేకమంది నేడు ఉన్నత స్థానంలో ఉన్నారు వారికి విజ్ఞానం అందించడంలో శ్రమ కూడా ఉంది అటు స్వీపర్లు ఇవాళ దీనంగా జీవిస్తున్నారు చాలా ప్రాంతాల్లో బ్రతుకు బండి కొనసాగించలేక చాలామంది స్కూల్ స్వీపర్లు గంటకు ఉరేసుకొని చనిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూల్ స్వీపర్ల కు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని చనిపోయిన ఉద్యోగి స్థానంలో వారసుల ఉద్యోగాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్ వెంకటయ్య గౌడ్ అర్జున్ మామదల్లి రామస్వామి నారాయణ గౌడ్ వెంకటయ్య గౌడ్ నారాయణ నిరంజన్ పుల్లయ్య జయమ్మ అర్ధారళి నారాయణ ఈశ్వరమ్మ రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెచ్చిపోయిన ఇసుక మాఫియా ?

- దిశ జర్నలిస్టుపై దాడి

పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో ని రెచ్చి పోయిన ఇసుక మాఫియా దిశ పత్రిక విలేకరి వెంకటేష్ పై దాడి చేసిన సంఘటన నాగర్ కర్నూలు జిల్లా, పెంట్ల వెల్లి మండల పరిధిలోని కొం డూరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వారం రోజుల క్రితం జోరుగా ఇసుక దందా నడుస్తుందని వార్త రాసి నందుకు కక్ష్య గట్టి ఆది వారం ఉదయం11గంటల ప్రాంతంలో కొండూరు గ్రామానికి చెందిన బంకల హుస్సేన్ వారి కుమారుడు రఘు లు విలేకరి ఇంటికి వెళ్లి నిన్ను చంపేస్తాం కొడుక అంటూ మరణయుధాలతో బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. విలేకరి వెంకటేష్ పెంట్ల వెళ్లి పోలీసు స్టేషన్లు ఫిర్యాదు చేసి పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారు గతంలో రౌడీ షీటర్లుగా ఉన్నారన్న సమాచారం పత్రిక స్వేచ్ఛ కు భంగం కలిగించిన వ్యక్తులపై తక్షణమే దాడికి పాల్పడిన వారిపై అటెంట్ మర్డర్ కేసు నమెదు చేయాలని విలేకరికి రక్షణ కలిపించాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి.

గడప గడపకు 'కాంగ్రెస్'



కొల్లాపూర్ రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి చెల్లిస్తా మని కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు శ్రీ చింతలపల్లి జగదీశ్వర్ రావు అన్నారు. ఆది వారం మండల కేంద్రంలోని కాలనీ లోని సమస్యలను పరిశీ లిం చారు. గడప, గడపకు తిరిగారు. ఈ సంద ర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు శ్రీ చింతలపల్లి జగదీశ్వర్ రావు మాట్లాడుతూ రైతు డిక్లరేషన్ కింద రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ ,ఆడ బిడ్డలకు రూ.500 లకే గ్యాస్ సిలెండర్. ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సాయం చేస్తామని హమీని ఇచ్చారు. భూమి లేని కూలీలకు ప్రతి ఏడాదికి రూ.12వేలు, యూత్ డిక్లరేషన్ 18 ఏండ్ల పైబడి, చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేస్తామన్నారు. మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రలైజేడ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ను ఏర్పాటును చేస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వరుడు, జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గ, మండల, మైనార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

గౌడ సంఘం నాయకులకు ఘన సన్మానం



కల్వకుర్తి టౌన్ : నూతనంగా ఎన్నుకోబడిన గౌడ సంఘం సభ్యులను స్థానిక మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం ఘనంగా సన్మా నించారు. అధ్యక్షులు రుకుల్ గౌడ్ తాలూకా గౌడ యువజన సంఘం కోశాధికారి కొమ్మగోని రవి గౌడ్ సన్మానించిన వారిలో ఉన్నారు. యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కార్వాంగ ఆనంద్ గౌడ్,తాలూకా యువజన సంఘం కోశాధికారి కొమ్మగోని రవి గౌడ్, తాలూకా గౌడ సంఘము ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ గౌడ్,తాలూకా గౌడ సంఘం ఉపాధ్యక్షులు రవి గౌడ్, తాలూకా గౌడ కార్యదర్శి నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బాలాజీ సింగ్ సైతం వీరిని సన్మానించారు. మున్సిపల్ ఛైర్మన్ యద్మ సత్యం గారు శాలువాలు కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు వైస్ ఛైర్మన్ షాహెద్,మాజీ ఛైర్మన్ శ్రీశైలం,కౌన్సిలర్ సైదులు గౌడ్,గౌడ పట్టణ అధ్యక్షులు కార్వాంగ శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు కార్వాంగ రాజేష్ గౌడ్,చింతపల్లి రాజు గౌడ్,ప్రధాన కార్యదర్శి కాకనూరి జంగయ్య గౌడ్,గౌడ యువజన సంఘము అధ్యక్షులు నరేష్ గౌడ్,ఉపాధ్యక్షులు రాము గౌడ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,గౌడ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్,బచ్చన్ శ్రీనివాస్ గౌడ్,గిరి గౌడ్ పాల్గొన్నారు.